# రాధామాధవీయం

రాత్రి 9 గం. 30 నిమిషాలవుతోంది. అప్పుడే రోటరీక్లబ్‌లో ప్రసంగం పూర్తి చేసి ఇంటికొచ్చి టైవిప్పుకుంటూ డ్రాయింగ్‌రూమ్‌లో రికాల్సవుదామని కుర్చీలో కూర్చుంటున్నా. నిశ్శబ్దాన్ని భంగ పరుస్తూ టెలిఫోన్ ఒకటే గోల.

''ఏమిటీ న్యూసెన్స్! అప్పుడే పట్టుమని పదినిమిషాలు విశ్రాంతి తీసుకోనివ్వరు కదా'' అనుకుంటూ ఫోన్ ఎత్తాను. హుటాహుటిన ఉన్న పళంగా 'కె.జి.హెచ్' అవుట్ పేషెంట్ వార్డుకు రమ్మనమని, కారణమేమీ చెప్పకుండా అవతల ఫోన్‌లో రఘు.

''ఏమిటి? ఎందుకు? ఆదుర్దాగా ప్రశ్నించాను.

''జగదాంబలో సినిమా చూసుకొని వస్తున్న రాధా, మాధవుల స్కూటర్‌కు యాక్సిడెంట్''

''యాక్సిడెంటా! అదీ మాధవ డ్రైవింగ్‌లోనా? ఎలా జరిగింది? అంత ప్రమాదమేమీ లేదుకదా!'' ఆదుర్దాలో రఘుపై ప్రశ్నల వర్షం కురిపించాను.

''అడ్డంగా వచ్చిన ఆబోతుని (విశాఖలో ఇవి సర్వత్రా సర్వవేళలా దర్శనమిచ్చే ప్రాణసఖులు) ఢీ కొట్టడంతో మాధవ్ క్రిందపడి 'కన్‌కషన్'కు లోనయ్యాడు. హెడ్ ఎక్సరే, ఇతర ప్రిలిమినరీ టెస్ట్‌లు చేస్తున్నారు'' అన్నాడు రఘు విషయాన్ని వివరిస్తూ.

''మరి రాధ సంగతి?''

''షీ ఈజ్ ఆల్‌రైట్! కాని నువ్వు మాత్రం వెంటనే బయలుదేరు. నాకు ఇటువంటి విషయాల్లో అంత అనుభవంలేదని నీకు తెలుసు కదా'' అంటూ ఫోన్ పెట్టేశాడు.

పదిగంటలకల్లా ఆసుపత్రికి చేరుకున్నాను. ఒక జూనియర్ డాక్టరు, మరొక 'ఇంటర్న్' మాత్రమే ఉన్నారు ఆ వార్డులో. నన్ను ఈ డ్రస్సులో చూసి కాస్త విస్మయం ప్రకటించారు. (మనవాళ్ళింకా ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌ని మర్చిపోలేదనుకుంటా!)

దుర్భేధ్యమైన ఆ వాతావరణంలో ముందుకు పోవలసిన కొన్ని లక్షణాలు గత ఇరవై ఏండ్లుగా విశాఖలో ఉండటం మూలాన అబ్బేయి. అందుకే వాళ్ళకు పెద్ద అవకాశం ఇవ్వకుండా ''వాటీజ్ ది మాటర్ డాక్టర్? ఎక్సరేలో స్కల్ ఫ్రాక్చర్ వగైరా ఏమైనా సస్‌పెక్ట్ చేస్తున్నారా? అడిగాను నాకు ఎదురైన డాక్టర్‌ని.

''నోసర్! నో ట్రేసెస్ ఆఫ్ ఎనీ ఫ్రాక్చర్డ్. మియర్ కన్‌కషన్ దట్సాల్'' అన్నాడు డ్యూటీ డాక్టర్.

''సార్! మీరు...? అంటూ ప్రశ్నార్థకంగా ఏదో వాన్నాడు నావైపు చూస్తూ

''షిప్ యార్డు...'' అన్నాను ముక్తసరిగా

''మీ పేషంట్‌కేమీ పర్వాలేదండి. అయినా కొంతసేపు అబ్‌జర్వుచేసి చూద్దాం'' అంటూ ముందుకు నడిచాడు.

గదిలోకి అడుగు పెడుతూనే మా వాడివైపు చూశాను. కూర్చునే ఉన్నాడు మాధవ్. ప్రక్కనే గాబరా పడుతూ రాధ.

''ఏమయ్యింది మాధవ్?'' ప్రక్కనే ఉన్న స్టూల్ మీద కూర్చుంటూ అడిగాను.

''దట్ బుల్... యూసీ! సడెన్‌గా అడ్డమొచ్చింది. నేను కుడివైపుకు తిరిగితే అదీ కుడివైపుకు, ఎడమ వైపుకు టర్ను చేస్తే అదీ ఎడమ వైపుకు రావటంతో ముఖాముఖీ ఢీకొన్నాం...'' అంటూ ''బైదిబై.... ఇదేమిటి. ఇక్కడికెలా వచ్చాం! ఎందుకున్నాం ఇక్కడ? నాకేమయ్యింది?'' అంటూ నా వైపు చూట్టం మొదలు పెట్టాడు.

''బాగుంది, నాకేమీ కాలేదు. నీ స్కూటర్ యాక్సిడెంట్ మనందరినీ ఇక్కడికి తీసుకొచ్చింది'' వాడి ధోరణికి విస్తుబోతూ అన్నాను.

డోంట్ బీ సిల్లీ! చెప్పు శేషూ! ఏమయ్యింది నీకు? నిక్షేపంలా ఉన్నమే! మేమేదో సినిమానుంచి వస్తున్నాం. ఇంతకీ మమ్మల్ని ఎవరు ఇక్కడికి తీసుకొచ్చారు? అంటూ ఆశ్చర్యంగానూ, అనూహ్యంగానూ రాధవైపు, నా వైపు, డాక్టర్లను మార్చి మార్చి చూస్తున్నాడు.

''కొంచెంసేపు మాట్లాడకుండా కళ్ళు మూసుకొని పడుకోవయ్యా బాబు!'' గదమాయించాడు డ్యూటీ డాక్టర్.



డా॥ టి.ఆర్. శేషాద్రి

''శేషూ! చూశావా! ఆ డర్టీ బుల్ సరిగ్గా ఎదురొచ్చింది. జగదాంబ జంక్షన్‌లో దాన్ని తప్పించుకోవటం కోసం స్కూటర్‌ని ప్రక్కకు తిప్పానే. దట్సాల్! రాధా నీకేమీ కాలేదు కదా? అది సరే ఇంతకీ మనమందరం ఇక్కడికెందుకొచ్చినట్లు? మనవాళ్ళకెవరికైనా?'' మాధవ్ మళ్ళీ తన ధోరణిలో మాట్లాడసాగాడు.

మాధవ్ వరస చూసి డాక్టరు విసుక్కుంటున్నాడు. నాక్కూడా సహనం చచ్చిపోయింది .''చూడు! మాధవ్ నువ్వూ రాధా కలిసి సినిమా చూసివస్తూ మీ స్కూటర్‌ను ఓ ఆంబోతుకు గుద్దారు. ఆ ప్రతాప ఫలితమే మీ ఈ రాక. నీకు ఫస్ట్ ఎయిడ్ ఇప్పించి ఇంటికి తీసుకొని పోదామని నేనూ రఘు వచ్చాం.ఇపుడు అంతా అర్థమయ్యిందా? అన్నాను కుర్చీలోంచి అసహనంగా లేస్తూ.

అర్థమయిందన్నట్లు తలూపాడు మాధవ్. మళ్ళీ వెంటనే ''దట్ స్టుపిడ్ బుల్... ఐసే... అది సరిగ్గా మామీదికి వచ్చేసింది. ఎంతనేర్పుగా స్కూటర్‌ను మళ్ళించినా మమ్మల్ని వదలందే... అది సరే గాని ఇంతకూ ఎందుకొచ్చాం ఆసుపత్రికి?'' మాధవ్ మళ్ళీ చెప్పుకు పోతున్నాడు.

''బాబు మాధవ్ ఇప్పుడే కదా ఆ డర్టీ బుల్ గురించి చెప్పావు. మళ్ళీ మొదలు పెట్టావేమిటి?'' అన్నాడు

రఘు కోపంగా.

"అంబోతా ఎక్కడ? ఎప్పుడు? నాకంతా అయో మయంగా ఉంది. లేవండి లేవండి ఇళ్ళకు పోదాం" మాధవ్ ధోరణికి అడ్డులేకుండా పోతున్నది. నాకు ఇప్పుడిప్పుడే మాధవ్ పరిస్థితి కొద్దిగా బోధపడింది. రాధకు కూడా కొంచం భయంగానూ, మరికొంత చిరా గ్గానూ ఉంది. డ్యూటీలో ఉన్న డాక్టర్ అసహనంగానూ, కోపంగానూ మాధవ్ వైపు చూస్తున్నాడు ఇదెక్కడి గోలరా అని.

నేను డ్యూటీ డాక్టరు వైపు తిరిగి "డాక్టర్! ఇది కన్‌కషన్ కేసు కదా! 'పెథిడిన్' ఒకటిస్తే హాయిగా నిద్రపోయి ఉదయానికల్లా మహారాజులా లేస్తాడు" నాకు తోచిన ఒక ఉచిత సలహా ఇచ్చాను.

ఉలిక్కిపడ్డాడు మాధవ్ "ఎవరికి కన్‌కషన్? కన్ కషన్ పేషెంట్‌కు పెథిడిన్ ఇస్తే చస్తాడు. అంత మాత్రం తెలియదా?... అది సరే ఆ బుల్ ఎంత జోరుగా వచ్చిందనుకున్నావు. అసలింతకూ మనమంతా ఇక్కడెందుకున్నట్లు?" మాధవ్ అదే ఆలాపన.

"అన్నయ్యగారూ! కన్‌కషన్ అయితే పెథిడిన్ ఇవ్వ టం అంత మంచిది కాదు" అంది రాధ.

"మరైతే ఏది ఇవ్వాలి?"

"లార్‌గాక్టిల్ ఇవ్వమనండి" అంది రాధ.

"ఐ ఎగ్రీ టు యూ హండ్రెడ్ పర్సెంట్!... ఆ బుల్‌కు మన స్కూటర్ గట్టిగా హిట్ ఇచ్చి ఉం డాలే" మళ్ళీ మాధవ్ ప్రేలాపన.

ఈలోగా ఇంటర్న్ డాక్టర్ సిరంజ్ లోడ్‌చేసి ఇం జక్షన్ నాచేతికిస్తూ మీరు ఎడ్మినిస్టర్ చెయ్యండి సార్" అన్నాడు.

"ఐయామ్ సారీ! నేను డాక్టర్‌ని కాను" అన్నాను.

షాక్ తిన్నట్లుగా కొయ్యబారిపోయాడు ఇంటర్న్.

"మరి...?" ఆశ్చర్యపోతూ అడిగాడు.

"ఐ యామ్ ఏన్ ఇంజనీర్! ఏదో ఇక్కడా అక్కడా విన్నదాన్ని బట్టి నిద్రకు ఉపకరిస్తుందని ఆ ఇంజక్షన్ సజెస్ట్ చేశాను" అన్నాను.

మొదట కొద్దిగా చిన్నబుచ్చుకున్నా, మళ్ళీ తెచ్చి పెట్టుకున్న గంభీరతతో ఇంజక్షన్ చేశాడు రాధామాధ వులు వద్దంటున్నా వినకుండా.

"ఇంతకూ వీళ్ళెవరండీ! ఈ మందు మనకొద్దు... ఆ మందు ఇవ్వండి అంటున్నారు? వాళ్ళ ఇష్ట ప్రకారం మందులు, ఇంజక్షన్లు ఇస్తామాండీ? పై పెచ్చు ఎదురు ప్రశ్నలు వీళ్ళూ" దబాయింపుగా నావైపు చూశారిద్దరు జూనియర్ డాక్టర్లు.

"మాధవ్ కొద్ది రోజుల క్రిందటే ఎం.డి. కార్డి యాలజీచేసి మొన్ననే మీ హాస్పటల్‌లో జాయినయ్యా డు. రాధ మావాడి శ్రీమతి. కర్నూల్ మెడికల్ కాలే జీలో క్రిందటి నెలే ఫైనల్ పూర్తి చేసింది" అన్నాను. అంతే మన జూనియర్ డాక్టర్లిద్దరూ అవాక్కయిపోయా రు. ఇంటర్న్ అయితే మళ్ళీ షాక్ కొట్టిన వాడిలా మరింత కొయ్యబారిపోయాడు.

(అఫ్‌కోర్సు! మర్నాటికి మా మాధవ్ తేరుకున్నా డనుకోండి. అది వేరే విషయం!) ●





Chief Editor: DASARI NARAYANARAO
Published by Dasari NarayanaRao on behalf of M/s Padma Arun Publishers Pvt. Ltd. 7/1 Azamabad Industrial Area, Hyderabad-20 and printed by him at M/s Taraka Prabhu Publishers Pvt. Ltd. 7/1, Azamabad Industrial Area, Hyderabad.
Phones: 68262, 68261, Associate Editor: Allani Sreedhar.